వ్యాస కౌముది

**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

# 137
# మహాత్మా గాంధి-44



**గాంధీజీ-ఇర్విన్ మధ్య జరిగిన ఒప్పందం**

దండి ఉప్పు సత్యాగ్రహం సమయంలో జైలుపాలయిన గాంధీజీని ఆంగ్ల ప్రభుత్వం 1931లో, జనవరి 26 న విడుదల చేసింది. ఆ సమయంలో వైస్రాయ్ ఇర్విన్ గాంధీజీతో చర్చలు జరిపి ప్రస్తుత సమస్యకు పరిష్కారం కనుగొనాలని నిర్ణయించటం జరిగింది. ఆ తరువాత ఈ ఇరువురి మధ్య ఎనిమిది సమావేశాలు జరిగాయి. ఇర్విన్ చిత్తశుద్ధి గాంధీజీ ని ఆకట్టుకున్నా సంతృప్తికరమైన పూర్తి పరిష్కారం మాత్రం లభించలేదు. కాని చివరకు ఇరువురి మధ్య కొన్ని విషయాలలో మాత్రం ఏకాభిప్రాయం కుదిరి వాటిని అమలు పరచటం జరిగింది.

1. జాతీయ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఉప్పు సత్యాగ్రహం నిలిపివేత.
2. లండన్ లో నిర్వహించే రెండవ RoundTable Conference లో జాతీయ కాంగ్రెస్ పార్టీ పాల్గొనటం.
3. కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కార్యకలాపాల మీద ఆంగ్ల ప్రభుత్వం శాసనాలద్వారా విధించిన అడ్డంకులను ఉపసంహరించటం.
4. రౌలట్ చట్టం క్రింద ప్రభుత్వం నిర్వహించే అన్ని విచారణలను ఉపసంహరించటం.
5. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలుపాలయిన సత్యాగ్రహులందరిని విడుదల చేయాలి.

6. ఉప్పు మీద ప్రభుత్వం విధించిన పన్నును తక్షణం తొలగించటం.

7. ఉప్పు తయారీ, వాణిజ్యం, చట్టబద్ధంగా అమ్మటం, దాని వినియోగంలో ఉన్న ఆంక్షలు పూర్తిగా తొల గించటం.

Gandhi-Irwin Pact గా పేరొందిన ఈ రాజకీయ ఒప్పందం మీద గాంధీజీ, ఇర్విన్ 1931 మార్చి 5 న సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం గాంధీజీకి 90,000 మంది పై చిలుకు రాజకీయ ఖైదీలు విడుదల అవటానికి వీలయింది.

కాని ఈ ఒప్పందం భారత్, ఇంగ్లండ్ లో ఉన్న ఆంగ్లేయ అధికారులకు ఏమాత్రం నచ్చలేదు. అందులోనూ బ్రిటిష్ రాజ్ (British Raj) ను సంపూర్తిగా నాశనం చేయటానికి పూనుకున్న రాజకీయ పార్టీతో (కాంగ్రెస్) ఈ ఒప్పందం చేసుకోవటం ఆంగ్లేయులకు ఈ మాత్ర నచ్చక ఆగ్రహం వ్యక్తం చేశారు. Winston Churchill అయితే బహిరంగంగా తన అసహనం ఈ విధంగా వ్యక్తం చేశారు: ***"...at the nauseaating and humiliating spectacle of this one-time Inner Temple lawyer, now seditious fakir, striding half-naked up the steps of the Viceroy's palace, there to negotiate and parley on equal terms with the representative of the King Emperor."***

ఈ సంధి ఒడంబడికలు పూర్తిగా అమలుపరచిన గాంధీజీ నిజాయితీని, దేశ భక్తిని ఇర్విన్ అభినందించుతూ తన ఉపన్యాసములో వెల్లడించారు. గాంధీ- ఇర్విన్ సంధి ఒడంబడిక జరిగిన నెల రోజు లకే ఇర్విన్ పదవీ విరమణ చేసి ఏప్రిల్ 1931 లో ఇంగ్లండుకు వెళ్ళటం జరిగింది. ఈ ఘటన స్మృతిలో, నేషనల్ సాల్ట్ సత్యాగ్రహ మెమోరియల్ అనే స్మారక మ్యూజియాన్ని 2019 జనవరి 30 న దండిలో స్థాపిం చారు.

**రెండవ Round-Table సమావేశం, 1931**

గాంధి-ఇర్విన్ ఒప్పందం వివరాలు తెలుసుకున్న బ్రిటీషు ప్రభుత్వం కాంగ్రెసు పార్టీ సభ్యులను ఎలాగైనా ఒప్పించి లండన్ లో 1931 సెప్టెంబర్ 7 న జరిగే రెండవ అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యేలా చూడాలని నూతన వైస్రాయ్ Wellington ను ఆజ్ఞాపించింది. ఈ సమావేశం జరగటానికి రెండు వారాల ముందు బ్రిటిష్ Labour ప్రభుత్వం పడిపోయింది. అప్పుడు Ramsay MacDonald Conservative Party సహా

యంతో National Government ఏర్పాటు చేయటం జరిగింది. ప్రభుత్వ అధినేత అయినా రాజకీయంగా బలహీనుడయిన MacDonald ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం ద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయని ఎవరూ భావించలేదు.

అయినా భారతావని నుంచి చాలా మంది నాయకులు ఈ సమావేశంలో పాల్గొనటానికి ఉత్సా హం చూపించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఏకైక ప్రతినిధిగా గాంధీజీ హాజరయ్యారు. గాంధీజీ బొంబాయి నుంచి ఆగస్టు 29 న SS Rajputana అనే నౌకలో ప్రయాణించారు. ఆయనతోపాటు సరోజినీ నాయుడు, మదన్ మోహన్ మాలవీయ, ఘనశ్యామ్ దాస్ బిర్లా (Ghanshyam Das Birla), ముహమ్మద్ ఇక్బాల్ (Muhammad Iqbal), మీర్జా ఇస్మాయిల్ (మైసూర్ దివాన్), S.K. Dutta, సయ్యద్ అలీ ఇమాం కూడా హాజరయ్యారు.

ఇంకా మహ్మదీయుల, హిందువుల, Justice Party (ముఖ్యులు బొబ్బిలి రాజా, రామస్వామి ము దలియార్); సిక్కుల, భారతీయ క్రైస్తవుల, ఆంగ్లో-ఇండియన్స్, భూస్వాముల, సింధు ప్రాంత వాసులు; పార్సీలు, అణగారిన తెగలు, బర్మీయులు, మొదలగు వర్గాల ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజ రయ్యారు.

కాని ఈ సమావేశం కొన్ని అవాంతరాలవల్ల డిశంబర్ వరకు కొనసాగింది.

ఈ సమావేశం ఫలితం:

1. భారతావని రాజ్యాంగ భవిష్యత్తు గురించి భారత ఆంగ్లేయ ప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయం కుదర లేదు.

2. బ్రిటిష్ ప్రధానమంత్రి Ramsay MacDonald అప్పటి భారతావనిలో రెండు రాష్ట్రాలను ఏర్పాటు చేయ టం: అవి North-West Frontier Province (NWFP); Sindh.

3. మూడు రంగాలలో (ఫైనాన్స్, ఫ్రాంచైజ్, రాష్ట్రాల విషయాలు) కమిటీలు ఏర్పాటు చేయటం:

4. భారతీయుల స్వాతంత్ర్యం విషయంలో ఆంగ్ల ప్రభుత్వ తిరస్కరణ.

ఇంకా అనేక విషయాలలో రెండు వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదరనందువల్ల ఈ రెండవ Round Table సమావేశం వైఫల్యంగా పరిగణించబడింది. డిశంబర్ చివరలో గాంధీజీ భారత్ కు తిరిగివచ్చారు.

రెండవ రౌండ్ టేబుల్ సమావేశం వైఫల్యం అయిన తరువాత ఇంగ్లండ్ ప్రధాన మంత్రి Mac-Donald అణగారిన ప్రజలకు (ప్రస్తుతం వారు Scheduled Classes; Scheduled Tribes పరిగణించబడు చున్నారు), ముఖ్యంగా ముస్లిం మతస్థులకు Indian Councils Act 1909 క్రింద Separate Electorate హోదా కల్పించటం

జరిగింది. ఆ తరువాత మరో చట్టం క్రింద (Government of India Act 1919) ఈ హో దా సిక్కులకు, భారతీయ క్రైస్తవులకు, ఆంగ్లో-ఇండియనులకు, యూరోపియనులకు కూడా కల్పించబ డింది.

ఆ తరువాత కొద్దిరోజులకే, 1932 జనవరి 4 న ఆంగ్ల ప్రభుత్వం అరెస్ట్ చేసి పూనా నగరం దగ్గరలో ఉన్న ఎరవాడ (Yervada) జైల్లో పెట్టింది.

**మూడవ రౌండు టేబుల్ సమావేశం; పాకిస్తాన్ దేశం పేరుకు మూలం**

ఈ సమావేశం 1932 లో నవంబర్ 17 న ప్రారంభమయి డిసెంబర్ 24 న ముగిసింది. ప్రాధాన్యత సంత రించుకోని ఈ చివరి రౌండు టేబుల్ సమావేశంలో కాంగ్రెసు నాయకులుగానీ ఇతర ప్రధాన రాజకీయ నాయకులెవ్వరూ హాజరుకాలేదు. బ్రిటీషు పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షమైన లేబరు పార్టీ సభ్యులు కూడా కూడా హాజరుకాలేదు. ఈ సమావేశంలో అనేక కమిటీలు సమర్పించిన నివేదికలను పరిశీలించ టం జరిగింది.

ఈ సమావేశంలోనే 'చౌదరీ రహమత్ అలీ' అనే లండన్ లో చదువుతున్న ముస్లిం విద్యార్థి "పాక్స్తాన్" అనే పదాన్ని సృష్టించాడు. పాక్స్తాన్ అంటే ఉర్దూలో '***పవిత్ర భూమి***' (Land of the Pure) అని అర్థం. ఆంగ్లంలో దీని స్పెల్లింగు (PAKSTAN). ఇందులో PUNJAB నుండి 'P'; AFGHAN నుంచి 'A'; KASHMIR నుంచి 'K'; BALUCHISTAN నుంచి 'ISTAN' తీసుకుని 'PAKISTAN' పదం రూ పొందించాడు. ఈ పదమే 'యునైటెడ్ ఇండియా' నుంచి వాయువ్య (North-West) మరియు తూర్పు బెంగాల్ (East Bengal) ముస్లిం మతస్థులు విడిపోయినప్పుడు తమ దేశానికి 'PAKISTAN' అని నామకరణం చేశారు.

**దేశం మీద ఉప్పు సత్యాగ్రహం దీర్ఘకాలిక ప్రభావం**

ఉప్పు సత్యాగ్రహం దేశం మీద దీర్ఘకాలిక ప్రభావం చూపింది. సార్వభౌమాధికారం కోసం, స్వయం పాల న కోసం గాంధీజీ, కాంగ్రెస్ పార్టీ వాదనలలోని చట్టబద్ధతను భారత్, ఇంగ్లండ్ గాక, యావత్తు ప్రపంచం గుర్తించటం మొదలయింది. 1930 దశకంలో మొదటి రెండు ఏళ్లలో జరిగిన సత్యగ్రహ ఉద్యమాల తరు వాత భారతదేశంపై తమకు ఉందనుకుంటున్న నియంత్రణ కేవలం భారతీయుల సమ్మతి పైనే ఆధారపడి ఉందని బ్రిటిషు వారు గుర్తించవలసివచ్చింది. ఆంగ్లేయులు ఆ సమ్మతిని కోల్పోవడంలో ఉప్పు స త్యాగ్రహం ఒక ముఖ్య మైన దశ.

గాంధీజీతో తనకున్న అనుబంధం ఉప్పు సత్యాగ్రహంతో ఒక ఉత్కృష్ట స్థాయికి చేరినట్లు జవ హర్ లాల్ నెహ్రూ భావించారు. భారతీయుల వైఖరిని మార్చడంలో దానికి శాశ్వత ప్రాముఖ్యత ఉందని కూడా ఆయన భావించారు. ఈ

ఉద్యమం ప్రభావం ముఖ్యంగా గ్రామీణ ప్రజలపై పడి వారికి ఆత్మగౌర వాన్నీ, స్వావలంబనను ఇచ్చింది. అన్యాయమైన అణచివేతకు అంత తేలికగా లొంగలేదు; వారి దృక్పథం విస్తరించింది. వారు మొత్తం భారతదేశం పరంగా ఆలోచించడం ప్రారంభించారు. ఇది గొప్ప పరి వర్తన. ఈ ఘనత గాంధీజీతో పాటు ఆయన నాయకత్వంలోని కాంగ్రెసుకు చెందుతుంది.

ముప్పై సంవత్సరాల తరువాత, ఈ సత్యాగ్రహ ఆయుధం, ఈ దండి యాత్ర అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ (Martin Luther King, Jr.) పైన, 1960 దశకంలో నల్ల జాతీయుల పౌర హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం పైనా బలమైన ప్రభావాన్ని చూపాయి:

"చాలా మందిలాగే, నేనూ గాంధీ గురించి విన్నాను, కాని నేను అతనిని తీవ్రంగా అధ్యయనం చేయ లేదు. నేను చదివినప్పుడు అతని అహింసాయుత నిరసన పట్ల ఆకర్షితుణ్ణయ్యాను. ముఖ్యంగా అతడి ఉప్పుయాత్రకు, అతని అనేక ఉపవాసాలకూ నేను చలించిపోయాను. అసలు ఈ *సత్యా గ్రహ* భావనే (*సత్య* అంటే నిజం. నిజం ప్రేమతో సమానం; *ఆగ్రహ* అంటే శక్తి; అందు వల్ల, *సత్యాగ్రహం* అంటే సత్యం శక్తి లేదా ప్రేమ శక్తి) నాకు ఎంతో విశిష్టంగా కనిపిస్తుంది. నేను గాంధీ త త్వాన్ని లోతుగా పరిశోధించినప్పుడు, ప్రేమ మరియు శక్తికి సంబంధించిన నా సందేహం క్రమంగా తొలగి పోయింది. సామాజిక సంస్కరణల రంగంలో దాని శక్తిని నేను మొదటిసారిగా చూశాను."

"Like most people, I had heard of Gandhi, but I had never studied him seriously. As I read, I became deeply fascinated by his campaigns of nonviolent resistance. I was particularly moved by his Salt March to the Sea and his numerous fasts. The whole concept of Satyagraha (Satya is truth which equals love, and agraha is force; Satyagraha, therefore, means truth force or love force) was profoundly significant to me. As I delved deeper into the philosophy of Gandhi, my skepticism concerning the power of love gradually diminished, and I came to see for the first time its potency in the area of social reform."

## సేవాగ్రామ్ (Sevagram)

సేవగ్రామ్ ("సేవ కోసం గ్రామం" అని అర్థం) భారతదేశంలోని మహారాష్ట్ర రాష్ట్రంలోని ఒక పట్టణం పేరు. ఇక్కడ మహాత్మా గాంధీ స్థాపించిన ఆశ్రమం ఉంది. ఇచ్చట గాంధీజీ 1936 నుండి 1948లో ఆయన మర ణించే వరకు నివసించారు. సబర్మతి ఆశ్రమం తరువాత సేవగ్రామ్ ఆశ్రమంలో గాంధీజీ నివసించినందువల్ల దీనికి అపారమైన ప్రాముఖ్యత కలిగింది. ఇది వార్ధా (Wardha) నుండి 8 కి. మీ. దూరంలో ఉం ది.

సబర్మతీ ఆశ్రమం నుంచి దండి వరకు జరిపిన ఉప్పు సత్యాగ్రహం పాదయాత్ర సమయంలో భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించే వరకు తిరిగి సబర్మతీ ఆశ్రమంలోకి అడుగు పెట్టనని గాంధీజీ నిర్ణ యించుకున్నారు. ఆ తరువాత ఆయన రెండు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు. 1933 ఆగస్టు 23 న క్షిణిస్తున్న ఆరోగ్య స్థితిని గమనించి బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని జైలు నుంచి విడుదల చేసింది. విడుదలైన తరువాత ఆయన భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించారు. ఆ సమయంలో మ ధ్య భారతదేశంలో ఏదైనా ఒక గ్రామాన్ని తన ప్రధాన కార్యాలయంగా మార్చుకోవాలని ఆయన నిర్ణయిం చుకున్నారు. ఆ సమయంలో ఆయన వయస్సు 66 సంవత్సరాలు.

ఆసమయంలో గాంధీజీ శిష్యుడు, మధ్య భారతదేశంలో వార్ధా పట్టణంలో నివసించే పారిశ్రామిక వేత్త ***జమన్ లాల్ బజాజ్*** ఆహ్వానం మేరకు 1934లో మహాత్మా వార్ధా వచ్చి బజాజ్ కు చెందిన బంగళా లోని ఒక గదిలో బస చేయటం జరిగింది. కొంతకాలం అచ్చట ఉన్న మహిళా ఆశ్రమంలోని ప్రార్థనా మందిరంలో ఆయన గడిపారు. ఆ సమయంలో బజాజ్ ఖాళీగా ఉన్న ఒక భవనాన్ని, దాని ప్రక్కన ఉన్న విశా లమైన తోటను గాంధీజీకి ఇవ్వటం జరిగింది. అచ్చట ఆయన All India Village Industries Association (AIVIA) ప్రారంభించారు. ఈ ప్రదేశం కాలక్రమేణా, గాంధీజీ బంధువు మగన్ లాల్ గాంధి (Maganlal Gandhi) పేరు మీద Maganwadi (మగన్వాడీ)గా పేరుగాంచింది. ఆయన పాట్నాలో 1928 లో ఏప్రిల్ 23 న మరణించారు.

సుమారు రెండు ఏళ్ల తరువాత సాధారణ రైతులా జీవిస్తూ, గ్రామీణ పునర్నిర్మాణం చేయాలనే గాంధీజీ ఆసక్తిని గుర్తించి జమన్ లాల్ బజాజ్ వార్ధా పట్టణానికి 8 కి.మీ. దూరంలో ఉన్న 'సెగావ్' (Segaav) గ్రామంలో ఉన్న 300 ఎకరాల భూమిని ఆయనకు అందుబాటులో ఉంచారు. ఏప్రిల్ 1936 లో ఈ గ్రామంలోగాంధీజీ తన నివాసాన్ని ఏర్పాటు చేసుకుని దానికి 'సేవాగ్రాం' (Sevagram) అనే పేరు పెట్టారు. దీనికి అర్థం '***సేవ గ్రామం***' (సేవాగ్రామం). అప్పుడు ఆయన AIVIA అచ్చటికి మార్చారు.

ఈ సేవాగ్రామంలో గాంధీజీ–కస్తూరిబాయిలకు ఒక చిన్న గృహం నిర్మించబడింది. సరిగ్గా అటు వంటి సాధారణ గ్రామ గృహాలు ఆయన శిష్యులకు, అనుయాయులకు కూడా నిర్మించబడ్డాయి. కుల, మత వివక్షత తొలగించటానికి వంటలు చేయటానికి హరిజనులను నియమించారు గాంధీజీ. ఈ సేవా గ్రామం దగ్గరలోనే ఉన్న Dham నది ఒడ్డున భూదానోద్యమం ప్రారంభకులు 'వినోబా భావే' స్థాపించిన Param Dham ఆశ్రమం ఉంది.

ఈ సేవాగ్రామం నుంచి గాంధీజీ గ్రామాల పునర్నిర్మాణానికి, గ్రామీణ చేతివృత్తులను పునరుద్ధరించటానికి, గ్రామీణ వ్యవసాయ పరిశ్రమలను ప్రోత్సహించటానికి, శాస్త్రీయ పరిశోధనకు చాలా కృషి చేశారు. గ్రామ పరిశుభ్రత ప్రోత్సహించి, అస్పృశ్యత నిర్మూలించారు. గ్రామస్తులకు ఖాదీ బట్టలు నేయటం, మట్టి పాత్రలు తయారుచేయటం, తేనెటీగల పెంపకం, బెల్లం తయారు చేయటం, పాడి పరిశ్రమ, గానుగ నూనె తయారీ, ఇతర ఆర్థిక కార్యకలాపాలలో శిక్షణ ఇవ్వటం జరిగింది.

సేవా గ్రామంలో కొంతమంది తెలుగు నాయకులు కూడా నివసించారు. వారిలో ముఖ్యులు 1953 లో తన ప్రాణం అర్పించి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి కారణ భూతుడయిన శ్రీ పొట్టి శ్రీరాములు. ఈయన గాంధీజీతో సబర్మతి ఆశ్రమంలో ఉండి 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. ఈయన కృష్ణా జిల్లా, కొమరవోలులో శ్రీ యెర్నేని సుబ్రహ్మణ్యం నెలకొల్పిన గాంధీ ఆశ్రమంలో చేరి దానిని నిర్వహించారు.

అనేక ముఖ్యమైన జాతీయ విషయాలు, ఉద్యమాలపై అనేక నిర్ణయాలు సేవాగ్రామంలో గాం ధీ జీ ఆధ్వర్యంలో తీసుకోబడ్డాయి. ఈ దేశం యొక్క స్వాభావిక బలానికి అనుగుణంగా గాంధీజీ రూపొందించిన దేశనిర్మాణ కార్యకలాపాలకు, అనేక సంస్థలకు సేవాగ్రామం కేంద్ర స్థానంగా (రాజధానిగా) మారిం ది. సేవాగ్రామం ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి వైస్రాయ్ Linlithgow గాంధీజీతో సంప్రదింపుల కొరకు '**గాంధి-కుటీరం**' తో ఒక ప్రత్యేక టెలిఫోన్ లైన్ ఏర్పాటు చేశారు. ఈయన ఈ ఆశ్రమంలో గాంధీజీతో కొన్ని రాత్రుళ్ళు గడపటం కూడా జరిగింది.



సేవాగ్రామంలో గాంధీజీ నిర్మించిన కుటీరం (కస్తూర్బాయి తో గాంధీజీ)



దూది నుంచి చేతితో రాట్నాలతో నూలు వడుకుతున్న సేవాగ్రామం ఆశ్రవాసులు

--------------

*---------..సశేషం.........*

***క్విట్ ఇండియా ఉద్యమం, ఇతర విషయాలను తదుపరి సంచికలో తెలుసుకుందాము.***

COMMENTS